# భారత దేశపు సర్వోన్నత న్యాయస్థానము
## సివిల్ అప్పీలేట్ అధికారపరిధి
## సివిల్ అప్పీలు నెంబరు–1967/2019

( ఎస్.ఎల్.పి. (సివిల్) సంఖ్య 15626/2011 ద్వారా)

ఎస్. జి. సంబంధన్ మరియు కం. ప్రతినిధి
టి.ఎస్. రాజేశ్వరన్ ....... అప్పీలుదారుదు

మరియు

యునైటెడ్ ఇండియన్ కంపెనీ లిమిటెడ్,
ఎ.సబ్సిడీయారి ఆఫ్ జనరల్ ఇన్సూరెన్స్
కార్పొరేషన్ ఆఫ్ ఇండియా మరియు ఇతరులు ......... ప్రతివాదులు

## ఉత్తర్వు

సెలవు ఆమోదించబడెను. అప్పీలుదారుడు దాఖలు చేసిన అప్పీలు సూట్ నెం.469/2002నుతేది.18-02-2011 నాడు ఉన్నత న్యాయస్థానము వారు కొట్టివేసినందున అట్టి తీర్పుకు వ్యతిరేకముగా ఈ అప్పీలును దాఖలు చేసిరి. దావా పత్రములో వర్ణించబడిన విధముగానే కక్షిదారులు చెప్పబడుదురు రెండవ వాది 2 ,65,473.36 రూపాయల ధర కలిగిన 9.43 మెట్రిక్ టన్నులఆర్.బి.డి. పామోలిన్ లూజ్ ఆయిలును తేది. 23-08-1997 నాడు ఐటిసి ఆగ్రో టెక్ లిమిటెడ్, పోర్ట్ ఏరియా ,విశాఖపట్నం వారి వద్ద కొనుగోలు చేసెను. అనంతరము అట్టి నూనెను రోడ్డు మార్గమున విశాఖపట్నము నుండి కర్నూలుకు రవాణా చేయుటకు మొదటి ప్రతివాదికి అప్పపించిరి. మొదటి ప్రతివాది రవాణా వ్యాపారమును నిర్వర్తించుచూ వస్తువులకు ఏ వ్యక్తి కొరకైనా రవాణా చేయుటకు సంసిద్ధముగా ఉండును. మొదటి ప్రతివాది అట్టి ఒప్పగింతను అంగీకరించి తేది. 23-08-1997నాడు లారీ రశీదు నెం. 506ను జారీ చేసెను. మరియు అట్టి పామాలిన్ నూనెను లారీ ట్యాంకర్నెం.ఎఇవి.6999 ద్వారా పంపించెను. అట్టి ట్యాంకర్ రెండవ ప్రతివాది ( అప్పీలు దారుడు- ఇందులో వాహనము యొక్క యజమానికి) చెందినది. అట్టి అప్పగింత విధానము రవాణా నష్టము అను భీమా క్రింద పాలసీ నెంబరు. 051100/21/ 26/11/10423/97 , గా తేది. 10-07-

1997 నాడు మొదటి వాది / భీమా కంపెనీలో భీమా చేయబడినది. 2,65473.36 రూపాయల ధరకు పామోలిన్ లూజ్ ఆయిల్ ను ఐటిసి ఆగ్రో టెక్ లిమిటెడ్ వారి నుండి కొనుగోలు చేసిన విషయము అప్పీలుదారునకు తెలియదు. ఎందుకనగా , అప్పీలుదారునకు ఆయిల్ ను కొనుగోలు చేసిన యజమానికి మధ్య ఒడంబడిక లేదు. తేది. 24-08-1997నాడు లారీ ఖమ్మం చేరినపుడు ఒక ప్రమాదము జరిగి , లారీ కాలువలో పడిపోయినది. ప్రమాదము గూర్చి ఖమ్మం రూరల్ పోలీసు స్టేషనులో సమాచారము ఇవ్వబడినది.పోలీసువారు లారీ డ్రైవరు పై క్రైమ్ నెం. 144/97 కేసును నమోదు చేసిరి. ప్రమాదము జరిగి నందున 7599 కేజీల పరిమాణము గల నూనె ట్యాంకరు నుండి కారిపోయినది. మరియు 1831కేజీల బరువు గల నూనె మరియు నీటి మిశ్రమము ప్రమాద స్థలము నుండి స్వాధీన పర్చుకొనిరి. లారీకి ప్రమాదము సంభవించినపుడు నష్టపరిహారము కోరుచూ రెండవ వాది, మొదటి ప్రతివాదికి , రెండవ ప్రతివాదికి నోటీసులు జారీ , చేసెను. అట్టి నోటీసుకు మొదటి ప్రతివాది ఎట్టి ప్రత్యుత్తరము ఇవ్వలేదు , కానీ తేది. 27-10-1997 నాడు రెండవ ప్రతివాది తరుపున జవాబు నోటీసు జారీ కాబడినది. అది ఎగ్జిబిట్ ఎ4 గా చూపబడినది.

అడిషన్ సివిల్ జడ్జ్ కోర్టు ,కర్నూలులో మెస్సర్స్ కాంతి బ్రదర్స్ , అప్పీలుదారుని రెండవ ప్రతివాదిగాను, మెస్సర్స్ ఎడిబుల్ ఆయిల్ ట్యాంక్ ట్రక్కు ఒనర్స్అసోసియేషన్ ను మొదటి ప్రతివాదిగా గానూ చేర్చుచూ , ఓ.ఎస్. నెం. 68/1998 కేసును దాఖలు చేసిరి. ట్రయల్ కోర్టువారు స్పష్టమైన రుజువులను పరిశీలించి, కక్షిదారుల తరుపు వాదనలు విని సూటులో డిక్రీని ఈ క్రింది విధముగా జారీ చేసిరి.

" దాని ఫలితముగా డి1 మరియు డి2లను వ్యతిరేకముగాడిక్రీని జారీ చేసిరి. దాని ప్రకారము 2,55,250 రూపాయలు కోర్టు ఖర్చులుకలుపుకొని మరియు 2,55,250 రూపాయల పై భవిష్యత్తు వడ్డీ సంవత్సరానికి 12% చొప్పున డి 1 మరియు డి 2 సమిష్టిగానూ, వేర్వేరుగాను దావా వేసిన తేదీలగాయతు దాని ఫలితము అనుభవించు తేది వరకు అట్టి సొమ్మును చెల్లించవలెనని డిక్రీని జారీచేసిరి.

తేది.14-12-2001 నాటి ట్రయల్ కోర్టు యొక్క తీర్పు మరియు డిక్రీని బట్టి వ్యధ చెందిన అప్పీలుదారుడు / రెండవ ప్రతివాది ఉన్నత న్యాయస్థానములో అప్పీలు సూటును దాఖలు చేసిరి. కానీ, తేది. 18-02-2011 నాడు వారి తీర్పు ద్వారా ఉన్నత న్యాయస్థానము వారు అప్పీలును కొట్టివేసిరి. ఆ తీర్పు వలన వ్యధ చెందిన అప్పీలుదారుడు ఈ అప్పీలును వేసెను.

కక్షిదారుల తరపున వాదించిన విజ్ఞుడైన న్యాయవాదుల వాదనలు విన్నాము. మరియు కేసు రికార్డును పరిశీలించితిమి.

అప్పీలుదారుని తరపున వాదించిన విజ్ఞుడైన న్యాయవాది అప్పీలు దారుడు మరియు వాదుల మధ్య రహస్య ఒడంబడిక ఏమీ లేదని పేర్కొన్నెను. రహస్య ఒప్పందము లేనందున అప్పీలుదారుడు నష్టపరిహారము చెల్లించబద్దుడు కాదని వాదించెను. మరియు అప్పీలుదారుని యొక్క డ్రైవరు ఎలాంటి నిర్లక్ష ధోరణి డ్రైవింగులో చూపలేదని పేర్కొన్నెను. ఒకవేళ నష్టపరిహారము ఏదైనా చెల్లించవలెనంటే , మొదటి ప్రతివాది మాత్రమే చెల్లించ బద్దుడని వాదించెను. అప్పీలుదారుని యొక్క న్యాయవాది తన వాదనలో 2 ,55,250 రూపాయలపై సంవత్సరానికి 12% వడ్డీని దావా వేసిన తేది నుండి దాని ఫలితము అనుభవములోనికి వచ్చువరకు చెల్లించవలెనని ట్రయల్ కోర్టు వారు ఎక్కువ వడ్డీ విధించిరని పేర్కొనెను. మరియు ట్రయల్ కోర్టు వారు ఇరువురు ప్రతివాదులు సమిష్టిగానూ ,వేర్వేరు గాను అట్టి పైకమును చెల్లించవలెనని ప్రతివాదులకు వ్యతిరేకముగా డిక్రీ జారీ చేసినను , ఉన్నత న్యాయస్థానము వారు అప్పీలుదారుడు మాత్రమే చెల్లించబద్దుడని అభిప్రాయపడిరి. ప్రతివాదుల తరపు న్యాయవాది పైన పేర్కొన్న వాదనలు త్రోసిపుచ్చుతూ , అప్పీలుదారుని యొక్క ప్రజా రవాణా వాహనము వలన అప్పీలుదారుడు నష్టపరిహారము పూర్తిగా చెల్లించబద్దుడని ట్రయల్ కోర్టు యొక్క తీర్మానమును ఉన్నత న్యాయస్థానము సరిగానే స్వకరించినదని పేర్కొనెను. ప్రతివాదుల తరపు న్యాయవాది తన వాదన కొనసాగించుచూ , అప్పీలుదారుడు దీనిలో ఏవిధమైన నిర్లక్ష్యము లేదని వాదించిననూ అది చెల్లదని , ఎందుకనగా రెండు న్యాయస్థానములు ఒకే విధమైన వాస్తవములను సరిగానే నమోదు చేసిరి. అప్పీలుదారుని లారీలో వస్తువులు రవాణా చేయు చున్నపుడులారీకి ప్రమాదము జరిగినది. క్రింది రెండు కోర్టుల వారి ఏకీకృత పరిశీలన ప్రకారము అప్పీలుదారుని యొక్క లారీ డ్రైవరు వంపు మార్గములో వెళ్ళు చున్నపుడు అతని నిర్లక్ష్యము కనిపించుచున్నది. రుజువులు , సాక్ష్యాధారముల ప్రాతిపదికగా , క్రింది కోర్టులు వాస్తవములను రికార్డు చేసిన విషయములో మేము జోక్యము చేసుకోజాలము. ప్రతివాదుల తరుపు న్యాయవాది తన వాదనలకు బలముచే కూర్చుటకు నాథ్ బ్రదర్స్. ఎక్జిమ్ ఇంటర్నేషనల్ లిమిటెడ్ , వర్సెస్ బెస్ట్ రోడ్ వేస్ లిమిటెడ్ – (2000) 4 ఎస్.సి.సి.553, కేసులో ఈ కోర్టులో ఇచ్చిన తీర్పుపై ఆధారపడెను. దాని ప్రకారము అప్పీలుదారుడు ఒడంబడికలో చేరకపోయిననూ, అతని ప్రజా వాహనమువలన పూర్తిగా బాధ్యత వహించవలెను. ఈ సందర్భములో పేరా 14 , 16 , 20 మరియు 25లను ఉటంకించెను. పేరా 25లో క్రింది విధముగా పొందు పరచిరి.

"25.పైన చెప్పబడిన విభాగములు6 ,8 మరియు 9లోని నిబంధనలను తిరిగి పేర్కొంటిమి. విభాగము 6 ప్రకారము ప్రత్యేక ఒడంబడిక ద్వారా సాధారణ వాహనదారుడు తన బాధ్యతను కొంత మేరకే వహించు వెసులు బాటు కల్పించుచున్నది. డ్రైవరు యొక్క నిర్లక్ష్యము వలన నష్టము గానీ, వస్తువులకు హాని జరిగిన గాని తన ద్వారా నేరము జరిగిన గాని , లేక తన సేవకుల ద్వారా గాని , ఏజెంట్లు ద్వారా గాని జరిగినప్పుడు అట్టి ప్రత్యేక ఒడంబడిక అక్కరకురాదు. అట్టి పరిస్థితిలో నష్టము మరియు హాని జరిగినందుకు ,లేక వస్తువులను అందించ లేక పోయినందుకు అట్టి వాహనాదారుడు విధిగా బాధ్యత వహించవలెను. ఇట్టి సందర్భములో నష్టపరిహారము కొరకు దావా వేసినప్పుడు,విభాగము 9లో పొందు పర్చినట్లుగా , వాహనదారుని నిర్లక్ష్య వలనలేక చర్య వలననష్టము లేకహాని జరిగినట్లుగా రుజువుచేయు బాధ్యత వాహనము యొక్క స్వంతదారునిపైనగాని లేక వాది పైన గాని ఉండదు. అట్టి నష్టము గాని హాని గాని విధి విలాసము వలనైనను లేక దేశ ద్రోహుల వలనైనను (రాజు గారి శత్రువుల వలనైనను , ప్రివీ కౌన్సిల్ వారిచే వ్రుకలో గలపద సముదాయము) సంభవించినదని రుజువుచేయగలిగితే , వాహనదారుడుఅట్టి బాధ్యత నుండి తప్పించుకొనవచ్చును. బ్రిటిశ్ & ఫారిన్ మారైన్ ఇన్సూరెన్స్ కంపెనీ వర్సెస్ ఇండియా జనరల్ నావిగేషన్ మరియు రైల్వే కంపెనీ లిమిటెడ్ కేసులో కలకత్తా వారి తీర్పును , రివర్ స్టీమ్ నావిగేషన్ కంపెనీ లిమిటెడ్ వర్సెస్ శ్యామ్ సుందర్ టీకంపెనీ లిమిటెడ్ కేసులో అస్సాము వారి తీర్పును, విద్యా రతన్ వర్సెస్ కోట ట్రాన్స్పోర్ట్ కంపెనీలిమిటెడ్ కేసులోరాజస్థాన్ వారి తీర్పును , కేరళ ట్రాన్స్ పోర్ట్ కంపెనీ లిమిటెడ్ వర్సెస్ కున్నత్ టెక్స్ టైల్స్ కేసులో కేరళ వారి తీర్పును ఇప్పటికే పైన ఉటంకించిరి, అట్టి తీర్పులలో కారియర్స్చట్టము , 1865లోని విభాగములు 6మరియు 8 యొక్క అర్ధమునుసరించి, స్పెషల్ కాంట్రాక్టు (ప్రత్యేక ఒడంబడిక) యొక్క ఫలితమును మేము గ్రహించితిమి. వారు సరియైన చట్టమునే పొందుపరచిరని మా అభిప్రాయము. "

కాగా , అప్పీలుదారుని తరపు న్యాయవాది చివరగా సమార్పించిన వాదనలో సంవత్సరమునకు గాను 12% వడ్డీ గూర్చి పేర్కొనిరి. కాబట్టి వడ్డీ రేటును సంవత్సరమునకు 8% సవరణ చేయుట ద్వారా న్యాయము జరిగించగలమని మా అభిప్రాయము కాబట్టి , అదే విధముగా తీర్పు ఇవ్వబడినది. అప్పీలుదారుని తరపు న్యాయవాది 2 ,01,298/– రూపాయలు ఇంతకు ముందే డిపాజిట్ చేసినట్లుగా పేర్కొనెను. కాబట్టి ఇన్సూరెన్స్ కంపెనీ వారు డిపాజిట్ చేసినట్టి పైకమును యధేచ్ఛగా తీసికొనవచ్చును.

ఉన్నత న్యాయస్థానము వారు అప్పీలును కొట్టివేసినందున డిక్రీ సవరణ చేయబడలేదని మా అభిప్రాయము. అందువలన డిక్రీ సమిష్టిగాను, వేర్వేరు గాను నిలిచియుండును.

పై అంశము రీత్యా , అప్పీలు కొట్టి వేయబడినది,

..........న్యాయమూర్తి
(అశోక్ భూషణ్)

..........న్యాయమూర్తి
(కె. ఎం. జోసఫ్)

న్యూఢిల్లీ
ఫిబ్రవరి 22, 2019

**గమనిక**స్థానిక భాషలో అనువదించబడిన తీర్పు , అతడు / ఆమె యొక్క స్థానిక భాషలో అర్థం చేసుకోవడానికి మాత్రమే పరిమితము. ఇది ఏ ఇతర ప్రయోజనాల కోసంఉపయోగించరాదు.అనువదించిన స్థానిక భాష తీర్పు మూలమునకు ఆంగ్లమున గల తీర్పు ప్రామాణికమైనది.